సాక్షి
పశ్చిమగోదావరి
సోమవారం । 5 । ఫిబ్రవరి । 2024



కార్పొరేట్ వైద్యం

నరసాపురంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రిలో ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందుతున్నాయి. 8లో



ఎల్లలు దాటి సేవలు

దూర ప్రాంతాల్లో ఉంటున్న వారి వద్దకు వెళ్లి మరీ పింఛన్ అందిస్తూ వలంటీర్లు అంకితభావం చాటుతున్నారు. 8లో



మద్ది సన్నిధిలో..

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం ఏలూరు జిల్లా అదనపు జడ్జి జి.రామగోపాల్ నందర్శించారు.

ఉద్యోగ ప్రాప్తిరస్తు

- ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వ ప్రాధాన్యం
- నైపుణ్యాలకు పదును
- జాబ్‌మేళాల ద్వారా అవకాశాలు
- 4,572 మందికి ఉద్యోగాలు



జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు (ఫైల్)

ఆకివీడు: నైపుణ్యంపైనే ఉద్యోగావకాశాలు ఆధారపడి ఉంటాయి. సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న రోజుల్లో నైపుణ్యాల పాత్ర కీలకంగా మారింది. ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలకు నైపుణ్యాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిరుద్యోగుల నైపుణ్యాలకు పదునుపెట్టి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్కిల్‌హబ్‌లు ఏర్పాటుచేసి పలు రంగాల్లో యువతకు శిక్షణ ఇస్తోంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ముమ్మరంగా జాబ్‌మేళాలు ఏర్పాటుచేసి బాసటగా నిలుస్తోంది. జాబ్‌మేళాలకు నిరుద్యోగులు ఉత్సాహంగా హాజరవుతున్నారు. ఆయా కంపెనీలు నిర్వహించే ఇంటర్వ్యూలలో పాల్గొని ఉద్యోగాన్ని సంపాదిస్తున్నారు.

16,333 మంది హాజరు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమాల్లో 16,333 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ చాటిన 4,572 మందికి ఉద్యోగాలు వచ్చాయి. అలాగే క్యాంపస్ సెలెక్షన్స్‌లో మరో 1,361 మందికి పైగా విద్యార్థులు కొలువులు సాధించారు.

స్కిల్ హబ్‌లతో ఉపాధి, ఉద్యోగం

ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్కిల్ హబ్‌లను ఏర్పాటుచేసి యువతకు సాంకేతిక రంగంలో శిక్షణ ఇస్తోంది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో 1 హబ్‌లను ఏర్పాటుచేసి ఎలక్ట్రానిక్, ఏసీ మెకానిజం, జూనియర్ సాఫ్ట్‌వేర్, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తోంది. ఏడాది కాలంగా ఆయా హబ్‌ల ద్వారా సుమారు 2,400 మంది పలు కోర్సుల్లో శిక్షణ పొందగా.. పలువురికి ఉద్యోగావాకాశాలు కూడా కల్పించింది.

స్కిల్‌ను కిల్ చేసిన చంద్రబాబు

స్కిల్ డెవలప్‌మెంట్‌ను గత చంద్రబాబు ప్రభుత్వం తుంగలో తొక్కింది. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను దూరం చేసింది. జాబ్ మేళాల ఊసెత్తలేదు. దీంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. అయితే సీఎం జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి జాబ్‌మేళాలు, క్యాంపస్ సెలెక్షన్స్ ద్వారా యువతకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పిస్తున్నారు.

జాబ్ మేళాలు.. ఉద్యోగాలు పొందిన వారి వివరాలు

పశ్చిమగోదావరి జిల్లా			ఏలూరు జిల్లా		
నియోజకవర్గం	హాజరైన వారు	ఎంపికైన వారు	నియోజకవర్గం	హాజరైన వారు	ఎంపికైన వారు
నరసాపురం	886	297	నూజివీడు	703	258
తాడేపల్లిగూడెం	1,828	595	ఏలూరు	2,126	539
భీమవరం	2,676	569	పోలవరం	646	187
ఆచంట	812	254	చింతలపూడి	645	276
ఉండి	457	195	ఉంగుటూరు	400	125
పాలకొల్లు	492	214	దెందులూరు	3,100	581
తణుకు	790	257	కైకలూరు	772	225

జాబ్‌మేళాలతో మేలు



నాలుగేళ్లుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో నిర్వహించిన జాబ్ మేళాలు నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. యువత ఉత్సాహంగా జాబ్‌మేళాలకు హాజరయ్యారు. పేర్గాంచిన కంపెనీల్లో 4,572 మంది ఉద్యోగ అవకాశాలు పొందారు.

– ఎ.కృష్ణారెడ్డి, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి, భీమవరం

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా..



జాబ్‌మేళా వేదికగా విప్రో కంపెనీ (చెన్నై)లో ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోంగా ఉద్యోగం చేస్తున్నాను. నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించిన జాబ్‌మేళా నాకు ఎంతగానో ఉపయోగపడింది. సాఫ్ట్‌వేర్ కొలువును సాధించి పెట్టింది.

–హరీష్, బీఎస్సీ, పెనుగొండ

బీకాంతో ఉద్యోగం



బీకాం చదివి ఏ ఉద్యోగం పొందాలో తెలియలేదు. పట్టుదలతో చదివి జాబ్‌మేళాలో ఉద్యోగం సాధించాను. పేద కుటుంబంలో పుట్టిన నాకు రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం భీమవరంలో పనిచేస్తున్నాను.

– అంగర వసంతలక్ష్మి, బొండాడ, కాళ్ల మండలం

చరిత్రాత్మకంగా 'సిద్ధం' సభ

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం అర్బన్ : సార్వత్రిక ఎన్నికలకు వైఎస్సార్ సీపీ శ్రేణులను సన్నద్ధం చేస్తూ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమర శంఖారావం పూరించిన ఏలూరు సిద్ధం సభ ఉమ్మడి గోదావరి జిల్లాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ గోదావరి జిల్లాల్లో ఇంతటి భారీ సభ గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. సీఎం జగన్ ప్రసంగం అందరి గుండెలను హత్తుకుందన్నారు. సిద్ధం అంటూ ఆయన ఇచ్చిన పిలుపును అందుకుని పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు లక్షలాదిగా సభకు తరలి వచ్చారన్నారు. లక్షల్లో ప్రజలు తరలివచ్చారన్నారు. వైఎస్సార్ సీపీ గాలికి రాబోయే ఎన్నికల్లో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. చంద్రబాబు అబద్ధం అయితే సీఎం జగన్ నిజమని చెప్పారు. గతంలో చంద్రబాబు అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చలవిడిగా దోచుకున్నారని ఆరోపించారు. దేవుడు దయతో సీఎం జగన్ హామీలన్నీ అమలు చేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. సిద్ధం సభకు సునామీలా తరలివచ్చిన లక్షలాది మంది జనాన్ని చూసి వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని మరోమారు తేటతెల్లమైందన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు ఓడిపోవడం ఖాయమని మంత్రి కొట్టు తెలిపారు.

న్యూస్‌రీల్

ఈ-క్రాప్ నమోదు వేగిరపర్చాలి



జగన్నాథపురంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు

పోడూరు: రైతులంతా ఈనెల 15లోపు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు సూచించారు. జగన్నాథపురంలో ఆదివారం ఆయన పర్యటించి ఈ-క్రాప్ పూర్తయిన చేలు, రికార్డులను పరిశీలించారు. ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి జి.సత్యనారాయణ మాట్లాడుతూ జగన్నాథపురంలో ఇప్పటివరకు 5 వేల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు పూర్తయ్యిందన్నారు. వీఏఏలు పి.ఆదినారాయణ, రవీంద్ర ఉన్నారు.

చిత్రలేఖనంలో ప్రతిభ



మంజూషను అభినందిస్తున్న దృశ్యం

తణుకు: ఇటీవల నెల్లూరులో జరిగిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో తణుకుకు చెందిన విద్యార్థిని టి.మంజూష బాలచిత్ర కళాశ్రీ అవార్డు అందుకుంది. పట్టణంలోని రాయసం రాజ్యలక్ష్మి సంగీత నృత్య కళాశాలకు చెందిన మంజూష 9వ తరగతి చదువుతోంది. నెల్లూరు అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 'అమ్మ చూపిస్తున్న తన ప్రేమ' పేరుతో వేసిన చిత్రానికి ఉత్తమ బహుమతి లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ భమిడి కమలాదేవి, అధ్యాపకురాలు సీహెచ్‌వైఎస్ లక్ష్మి ఆమెను అభినందించారు.

ముగిసిన గేట్ పరీక్షలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఐఐటీ, ఎన్ఐటీల్లో పీజీ ప్రవేశాల కోసం నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్) పరీక్షలు ఆదివారం ముగిశాయి. తాడేపల్లిగూడెం వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 125 మందికి 118 మంది, సాయంత్రం 104 మందికి 94 మంది హాజరయ్యారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్‌రావు, కో-ఆర్డినేటర్ నటరాజ్, అడ్మిన్ కొల్లా సురేష్, ఐఐటీ (ఖరగ్‌పూర్) పరీక్షా నిర్వాహకులు పర్యవేక్షించారు.

వైద్య కళాశాలకు సీతారెడ్డి భౌతికకాయం



జగ్గవరపు సీతారెడ్డి (ఫైల్)

చింతలపూడి: యర్రంపల్లికి చెందిన జగ్గవరపు సీతారెడ్డి (72) మరణానంతరం తన భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం ఏలూరు ఆశ్రమం వైద్య కళాశాలకు అప్పగించాలని గతంలోనే శరీర దాన పత్రాన్ని ఇచ్చారు. కొద్దిరోజులుగా హృద్రోగ సమస్యతో ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూశారు. సీతారెడ్డి భౌతికకాయాన్ని కుటుంబసభ్యులు ఆదివారం యర్రంపల్లి తీసుకువచ్చారు. ఆయన భార్య సుధారాణి, కుమారుడు రాకేష్ రెడ్డి, కుమార్తె జి.వాహిని, అల్లుడు జీఎస్ఎస్ఎన్ రెడ్డి తమ కుటుంబ పెద్ద ఆశయాన్ని నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు. విషయాన్ని ఆశ్రమం కళాశాల యాజమాన్యానికి తెలియజేయగా కళాశాల సిబ్బంది మధ్యాహ్నం యర్రంపల్లి వచ్చి శరీర దానానికి సంబంధించిన ప్రక్రియను పూర్తిచేశారు. భౌతికకాయాన్ని వైద్య కళాశాలకు తరలించారు. గ్రామంలో జరిగిన సీతారెడ్డి అంతిమయాత్రలో వందలాది మంది బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాట్నాలమ్మకు పూజలు



పెదవేగి : భక్తుల పాలిట కొంగు బంగారం, కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. విశేష అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు మొక్కలు తీర్చుకుని ప్రత్యేక పూజలు చేయించారు. పూజా టికెట్లపై రూ.39,180, విరాళాల రూపంలో రూ.32,384, లడ్డూ ప్రసాదంపై రూ.30,435, ఫొటోల అమ్మకంపై రూ.3,870 ఆదాయం లభించిందని ఆలయ ఈఓ ఎన్.సతీష్‌కుమార్ తెలిపారు. మొత్తంగా రూ.1,05,869 ఆదాయం సమకూరిందన్నారు.

నరసాపురం ఎంపీ సీటును గెలుస్తాం



డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీ అభ్యర్థి ఉమాబాల



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నరసాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజల సహకారంతో నరసాపురం ఎంపీ స్థానంలో విజయం సాధించి సీఎం జగన్‌కు కానుకగా అందిస్తామని వైఎస్సార్ సీపీ నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల అన్నారు. భీమవరంలో ఆమె నివాసం వద్ద ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఎంపీ కనుమూరి రఘురామరాజు నియోజకవర్గానికి దూరంగా ఉంటూ అభివృద్ధిని కూడా దూరం చేశారని, జగనన్న సారథ్యంలో నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు మంచి సేవలందించే లక్ష్యంతో ముందడుగు వేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన నరసాపురం ఎంపీ సీటును బీసీ మహిళకు కేటాయించి సీఎం జగన్ చరిత్ర సృష్టించారని, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

మర్యాదపూర్వక భేటీ

తాడేపల్లిగూడెం/పెనుగొండ: తాడేపల్లిగూడెంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, ఆచంట మండలం తూర్పుపాలెంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, భీమవరంలో విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, కాళ్ల మండలం పెదఅమిరంలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల మర్యాదపూర్వకంగా కలిశారు.

ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే ఆళ్ల నాని హామీ



ఆర్యవైశ్య సంఘాల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇప్పటికే సీఎం జగన్ రాజకీయంగా ప్రాధాన్యమిస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఆదివారం స్థానిక సీఆర్ఆర్ అటానమస్ కళాశాల ఆడిటోరియంలో ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు అర్బన్ ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్లో 50 శాతానికి పైగా పేదలు ఉన్నారని, ఆర్యవైశ్యులతో పాటు ఉన్నత వర్గాల్లో పేదలను ఆదుకునేలా సీఎం జగన్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆర్యవైశ్యుల పిల్లలకు మంచి భవిష్యత్ అందించడానికి ఆర్యవైశ్య సంఘాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఏలూరులో ఆర్యవైశ్యుల కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయింపుతో పాటు రూ.25 లక్షలు ఆర్థికంగా సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సభకు అధ్యక్షత వహించిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామసత్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు వడ్డీలేని రుణాలివ్వాలని, రాష్ట్ర రాజధానిలో పొట్టి శ్రీరాములు విగ్రహం, పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు.

ఘనంగా ప్రమాణ స్వీకారాలు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వెలగా శ్రీరామమూర్తి, కార్యదర్శిగా చిట్టూరి కాశీ విశ్వనాథం, కోశాధికారిగా మామిడి వెంకటేశ్వరరావుతో పాటు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దివ్వెల జయ ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా వేమా సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మద్దుల రవికుమార్, కోశాధికారిగా బచ్చు విష్ణు, గౌరవాధ్యక్షుడిగా గాదంశెట్టి శ్రీనివాస్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు అంబికా కృష్ణ, జయంతి వెంకటేశ్వర్లు, సీహెచ్ షణ్ముఖ రావు, పెనుగొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

అభయమిచ్చిన ఆసరా



తూర్పుపాలెంలో ఆసరా సభకు హాజరైన మహిళలు

రాష్ట్రంలో మహిళా సాధికారత, స్వావలంబన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలు అమలుచేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా కింద సాయం అందిస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆసరా సంబరాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఆదివారం ఆచంట నియోజకవర్గం తూర్పుపాలెంలో ఆసరా సంబరాలు నిర్వహించారు.

– పెనుగొండ

అభివృద్ధిని చూడండి



రాష్ట్రంలో, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూడండి. కళ్లు ఉండి చూడలేని కబోదులు దుష్ప్రచారం చేస్తున్నారు. ఎవరి మాటలు విని మోసపోకండి. నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నారు. ఆచంట కాపులపాలెంలో కమ్యూనిటీ భవన నిర్మాణం చేపట్టారు.

–బి.గోవిందమ్మ, ఆచంట

నేరుగా నా ఖాతాలోకి..



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమంతో పిల్లల చదువుకు అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా పథకాలు తోడ్పడుతున్నాయి. నేరుగా లబ్ధి నా ఖాతాలో జమవుతున్నాయి. డ్వాక్రా రుణ మాఫీ ఏడాదికి రూ.14.700 చొప్పున అందింది.

–అల్లు భవానీ, వెలగలేరు

మడమతిప్పని నేత వైఎస్ జగన్

మహిళలకు ఇచ్చిన మాటకు కష్టకాలంలోనూ మడమ తిప్పకుండా కట్టుబడిన నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా రుణమాఫీని వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా అందిస్తున్నారు.

– చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఆచంట ఎమ్మెల్యే

(తూర్పుపాలెంలో ఆదివారం జరిగిన ఆసరా కార్యక్రమంలో..)



తూర్పుపాలెంలో ఆసరా లబ్ధిదారులకుచెక్కు అందిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

అగ్నిప్రమాద బాధితుడిని ఆదుకుంటాం

- ఎమ్మెల్యే నిమ్మల పాదయాత్ర హాస్యాస్పదం
- రైతులకు అన్నివిధాలా ప్రభుత్వం అండ
- వైఎస్సార్ సీపీ పాలకొల్లు ఇన్‌చార్జి గోపి



ఆర్యపేటలో కొబ్బరి గోడౌన్‌ను పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

యలమంచిలి: పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పాదయాత్రలో కాల్చిన తారాజువ్వల కారణంగా కొబ్బరికాయలు కాలిపోయి నష్టపోయిన వ్యాపారిని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ఆయన ఆదివారం మరోమారు బాధితుడి వద్దకు వెళ్లి పరామర్శించారు. మంటలు చెలరేగి కాలిపోయిన కొబ్బరి గోడౌన్‌ను పరిశీలించి బాధితుడు కొండయ్య, అతని కుమారుడికి ధైర్యం చెప్పారు. బీమాతో పాటు ప్రభుత్వపరంగా సాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

బాణసంచా కాల్చడం హాస్యాస్పదం

తనకు రాజకీయం చేయడం, రాజకీయాలు మాట్లాడటం అలవాటు లేదని, అయినా రైతు పోరుబాట పేరు చెప్పి పాదయాత్ర చేస్తూ బాణసంచా కాల్చడం ఎంత వరకు సబబో అర్థం కావడం లేదని గోపి అన్నారు. రైతులు కొబ్బరి నిల్వలు ఉన్నాయని చెబుతున్నా పట్టించుకోకుండా బాణసంచా కాల్చడం సరికాదన్నారు. సీఎం జగన్ పాలనలో వ్యవసాయం పండగ చేశారని, ఏడాదికి రైతులకు రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్నారని, ఆర్బీకేల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తక్కువ ధరకు సకాలంలో సరఫరా చేస్తున్నారన్నారు. అలాగే ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు ఉచితంగా సంచులు, రవాణా, ఎగుమతి కూలీ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ధాన్యం సొమ్ములు కూడా వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో జమవుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఇవ్వాల్సిన వడ్డీ రాయితీని కూడా సీఎం జగన్ అందించారన్నారు. ఇలా ఎక్కడా అవినీతికి తావులేకుండా లబ్ధి చేకూర్చుతుంటే ఎమ్మెల్యే నిమ్మల రైతు పోరుబాట చేపట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2014లో రైతు రుణమాఫీ పేరిట అధికారంలోనికి వచ్చిన చంద్రబాబు ఎంతవరకు రుణమాఫీ చేశారో రైతులకు చెప్పాలన్నారు. గురువింద గింజ మాదిరి రాజకీయాలు చేస్తున్న రామానాయుడు పోరుబాట చేయడం ఎంతవరకు సమంజసమో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, యలమంచిలి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చివటపు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, చెన్ను విజయ్ ఉన్నారు.

క్లుప్తంగా

11న భీమవరంలో చెస్ పోటీలు

భీమవరం: భీమవరంలో ఈనెల 11వ తేదీన జిల్లా స్థాయి అండర్-7, -9 బాలబాలికల చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మాదాసు కిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అనసూయ చెస్ అకాడమీలో ఉదయం 9 గంటల నుంచి ఈ పోటీలను ప్రారంభిస్తామన్నారు. 2017 జనవరి 1వ తేదీలోపు జన్మించిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. పోటీల్లో విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 90632 24466 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కోడిపందేలపై దాడి

23 మంది అరెస్టు, రూ.4.89 లక్షల నగదు, 29 బైక్‌లు, 8 కార్లు స్వాధీనం

నరసాపురం రూరల్: నరసాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లవరం గ్రామ శివారున అక్వా చెర్వుల వద్ద నిర్వహిస్తున్న కోడిపందేలపై పోలీసులు దాడి చేశారు. సీఐ కె.గోవిందరాజుకు అందిన సమాచారం మేరకు శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చేసిన ఈ దాడిలో 23 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.4,89,460 నగదు, 26 కోళ్లు, 57 కత్తులు, 31 సెల్‌ఫోన్లు, 29 బైక్‌లు, ఎనిమిది కార్లు స్వాధీనం చేసుకున్నారు. నరసాపురం పట్టణం, రూరల్ ఎస్సైలు బీఎస్‌డీఆర్ ప్రసాద్, గురయ్యలతో పాటు సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై గురయ్య తెలిపారు.

ఆటో బోల్తా పడి ఇద్దరు బాలురు మృతి



బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

పెనుగొండ: ఆచంట మండలం కోడేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలురు మృతి చెందారు. కరుగోరుమిల్లి ముత్యాలపల్లికి చెందిన నక్కా వాసుదేవ(13), కుక్కల నాగరాజు (12), మరో ఐదుగురు కలిసి ట్రక్కు ఆటోలో ఆదివారం తూర్పుపాలెం వచ్చి తిరిగి వెళుతుండగా కోడేరు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాసుదేవ, నాగరాజు ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాగరతీరాన కార్పొరేట్ వైద్యం

- నరసాపురంలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం
- నాడు-నేడు పథకంలో రూ.14 కోట్లు ఖర్చుచేసిన ప్రభుత్వం
- తీరగ్రామాల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలు

జిల్లాలో సముద్రతీరమున్న ప్రాంతం నరసాపురం. ఈ ప్రాంతం వారికి గతంలో ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్ష. పెద్ద రోగమొస్తే వేరే ప్రాంతానికి వెళ్లాల్సిందే. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి సీరియస్‌గా ఉంటే పక్క జిల్లాలకు వైద్యం కోసం పరుగులు పెట్టాల్సిందే. పట్టణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రి ఇక్కడి ప్రజల వైద్య అవసరాలను తీర్చలేని దుస్థితి. అయితే ఇదంతా గతం. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ వైద్యానికి మంచిరోజులు వచ్చాయి. 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. నాడు-నేడు పథకంలో రూ.14 కోట్ల వ్యయంతో ఏరియా ఆసుపత్రిలో సేవలు మెరుగుపరచడంతో కార్పొరేట్ వైద్యం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది.



నరసాపురంలో అధునాతన వసతులతో కార్పొరేట్ తరహాలో రూ.14 కోట్లతో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రి



టీడీపీ హయాంలో అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న 50 పడకల నరసాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్

నరసాపురం: నరసాపురం, మొగల్తూరు మండలాలకు సంబంధించి తీరప్రాంత గ్రామాలు పెద్దసంఖ్యలో ఉన్నాయి. స్థానికంగా ప్రభుత్వాసుపత్రి అందుబాటులో ఉన్నా కూడా పెద్దపెద్ద జబ్బులు వచ్చినప్పుడు ఏలూరు, కాకినాడ తదితర ప్రాంతాలకు రోగులు తరలివెళ్లాల్సిన పరిస్థితి. గత టీడీపీ హయాంలో ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామంటూ హడావిడి చేశారు. పాత ఆసుపత్రి భవనం ముందు ఏరియా ప్రభుత్వాసుపత్రి అంటూ బోర్డులు కూడా పెట్టారు. ఆ తరువాత అభివృద్ధిని గాలికొదిలేశారు. ప్రభుత్వ వైద్యసేవలు మెరుపరచాలనే ఆలోచన చేయలేదు. కనీసం ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను కూడా భర్తీ చేయలేదు. దీంతో ఎంతోకాలంగా ప్రజలకు అరకొరగా ప్రభుత్వ వైద్యసేవలు అందేవి.

వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే..

2019లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే స్థానికంగా ఎన్నికైన ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తొలినాళ్లలోనే ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టిపెట్టారు. విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం, నిధులు మంజూరు చేయించడం చకచకా జరిగిపోయాయి. దీంతో పట్టణంలోని రుస్తుంబాదలో 50 పడకలతో ఉన్న ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా కార్పొరేట్ స్థాయిలో నిర్మించారు. 2022 నవంబర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ఈ ఆసుపత్రిని ప్రారంభించారు. ఇప్పుడు నూతన ఆసుపత్రిలో పెద్దసంఖ్యలో రోగులు చికిత్స పొందుతున్నారు.

పెరిగిన వసతులు

ఆసుపత్రిలో అధునాతన వసతులు ఏర్పాటు చేశారు. స్కానింగ్ యూనిట్, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ నెలకొల్పారు. ఆర్థోపెడిక్ విభాగం, కంటి పరీక్షల విభాగం, చిన్న పిల్లల రోగాలకు సంబంధించి పిడియాట్రిక్ విభాగం, గైనకాలజీ విభాగాలు ఏర్పాటు చేశారు. బీపీ, సుగర్ రోగాలకు సంబంధించి ప్రత్యేక ఎన్‌డీటీ సెంటర్, ఆరోగ్యశ్రీ విభాగం, ఐసీడీసీ విభాగం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, డెర్మటాలజీ విభాగాలను ఏర్పాటు చేశారు. ఇంకా రిహేబిటేషన్ సెంటర్, కిడ్నీ డయాలసిస్ సెంటర్ వంటి అదనపు సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు సైతం చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఆస్పత్రి ఏర్పాటు ద్వారా మూడు లక్షలకు పైగా జనాభాకు, ముఖ్యంగా తీరగ్రామాల వారికి ఈ 100 పడకల ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి.

పెరిగిన ఓపీ.. ఆసుపత్రిలోనే శస్త్రచికిత్సలు

గతంలో ఈ ఆసుపత్రిలో ప్రతిరోజూ అవుట్ పేషెంట్స్ 200 నుంచి 250 మంది వరకు ఉండేవారు. ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిగా రూపాతరం చెందిన తరువాత ప్రతి రోజూ ఓపీ 500 నుంచి 600 వరకు ఉంటోంది. గతంలో గైనకాలజీకి సంబంధించి సిజేరియన్ ఆపరేషన్లు మాత్రమే జరిగేవి. ప్రస్తుతం అదనపు వసతులు వచ్చిన తరువాత కణతులు, 24 గంటల నొప్పి వంటి వాటికి శస్త్రచికిత్సలు ఈ ఆసుపత్రిలోనే చేస్తున్నారు. ఎముకల శస్త్రచికిత్సలు కూడా స్థానికంగానే జరుగుతున్నాయి. ఇంతకు ముందు ఇలాంటి శస్త్రచికిత్సలు చేయాల్సి వస్తే ఏలూరు, కాకినాడ పట్టణాలకు పంపించేవారు.

ప్రభుత్వ వైద్యానికి పెద్దపీట



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు వైద్యం భారం కాకూడదని, జబ్బుల కారణంగా పేద, మధ్యతరగతివారు అప్పులపాలు కాకూడదని ప్రభుత్వ వైద్యానికి పెద్దపీట వేస్తున్నారు. నరసాపురం 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి అడిగిన వెంటనే నిధులు ఇచ్చారు. సకాలంలో ఆసుపత్రిని ప్రారంభించుకున్నాము. నియోజకవర్గంలో రెండు కొత్త పీహెచ్‌సీలు నిర్మించాం. 45 విలేజీ హెల్త్ సెంటర్లు నిర్మించాం. ఈ నాలుగేళ్లలో ఆసుపత్రుల నిర్మాణం, మరమ్మతులు, సదుపాయల కోసం రూ.47 కోట్లు ఖర్చుచేశాం.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ ఛీఫ్ విప్

మా ఇబ్బందులు తీరాయి



మొన్నటివరకూ ప్రభుత్వాసుపత్రికి వెళితే భయమేసేది. పెద్ద రోగమైతే ఏలూరు, కాకినాడ పంపించేవారు. ఇప్పుడు మా కష్టాలు తీరాయి. నరసాపురంలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించడం, అన్ని వసతులు కల్పించడం జరిగింది. నిజంగా కొత్త ఆసుపత్రిని చూస్తుంటే ఏదో హైదరాబాద్‌లో పెద్ద ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లినట్టుంది. మా కష్టాలన్నీ తీరాయి.

– బైనపాలెం పండు, ఎల్‌బీ చర్ల

ఎంపీపీ కుటుంబాన్ని ఆదుకుంటాం

ఎంపీపీ సుమంగళి కుటుంబానికి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు పరామర్శ



కవిటంలో ఎంపీపీ సబ్బితి సుమంగళిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పోడూరు: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి భర్త విద్యాసాగర్ విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదివారం విద్యాసాగర్ స్వగ్రామమైన కవిటం శివారు నల్లవెంకయ్యచెరువు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపీపీ సుమంగళిని, కుమార్తెలను, ఓదార్చి ధైర్యం చెప్పారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ విద్యాసాగర్‌కు మంచి వైద్యం అందించేలా ఎప్పటికప్పుడు కృషి చేశామని, ఆయన కోలుకుంటున్న తరుణంలో అకస్మాత్తుగా మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ప్రస్తుతం డిగ్రీ, పీజీ చదువుతున్న ఇద్దరు కుమార్తెలు చదువులు పూర్తి చేయడానికి, వారికి మంచి ఉద్యోగాలు కల్పించేలా తాను సహకారం అందిస్తానన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వపరంగా, పార్టీపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ఎంపీపీ సుమంగళికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట పోడూరు జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు), మండల కన్వీనర్ పిల్లి నాగన్న, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, సర్పంచ్‌లు చుట్టుగుల్ల పూర్ణిమ, శెట్టిబత్తుల సువర్ణరాజు, సొసైటీ అధ్యక్షుడు రుద్రరాజు శివాజీరాజు, తరపట్ల మోహనరావు, బుడితి భీమారావు, స్థానిక సంఘపెద్దలు ఉన్నారు.

గుడాల గోపి పరామర్శ

భర్త విద్యాసాగర్ మృతి చెందడంతో ఎంపీపీ సుమంగళిను ఆదివారం వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి పరామర్శించారు. విద్యాసాగర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పెనుగొండ, పెనుమంట్ర జెడ్పీటీసీలు పోడూరి గోవర్ధన, కర్రి గౌరీసుభాషిణి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్, మార్టేరు సర్పంచ్ మట్టా కుమారి, కర్రి వేణుబాబు, మట్టా రాము తదితరులు ఎంపీపీని పరామర్శించి ధైర్యం చెప్పారు.

అప్పులభారంతో దంపతుల ఆత్మహత్య



సత్యనారాయణ, లక్ష్మి మృతదేహాలు

పెనుగొండ: సిద్ధాంతం శివారు సాలిపేటలో ఆర్థిక ఇబ్బందులతో దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సాలిపేటలో పడవల సత్యనారాయణ (54), పడవల లక్ష్మి (50) భార్యాభర్తలు. సత్యనారాయణ మేనమామ ఇంట్లో కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం కాగా, వీరందరికీ వివాహాలు చేశారు. సత్యనారాయణ గతంలో గ్రామంలో బట్టలషాపు నిర్వహించేవాడు. కరోనా సమయంలో నష్టాలు రావడంతో షాపును అమ్మేశాడు. కొంతకాలంగా పెనుగొండలోని బట్టలషాపులో పనిచేస్తున్నాడు. కరోనాలో నష్టం రావడంతో పాటు కుమార్తెల పెళ్లిళ్లకు కొంత అప్పులు చేశాడు. దీంతో దాదాపు రూ.5 లక్షలు అప్పులు ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో సత్యనారాయణ, లక్ష్మి దంపతులు ఆదివారం తమ ఇంట్లో వేర్వేరు గదుల్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంట్లో నాలుగు పేజీల సూసైడ్ నోట్ రాసి తమ చావుకు ఎవరూ బాధ్యులు కాదని అందులో పేర్కొన్నారు. సత్యనారాయణ, లక్ష్మీ దంపతులు ఆత్మహత్యకు పాల్పడడంతో మృతదేహాల వద్ద కుటుంబసభ్యులు, బంధువులు రోదించడం చూసి అక్కడున్న గ్రామస్తులు కంటతడిపెట్టారు. స్థానికుల సమాచారంతో ఆచంట ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు కళలు ప్రామాణికం



నృత్య పోటీల్లో పాల్గొన్నవారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేస్తున్న గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: సంస్కృతి, సంప్రదాయాలకు కళలు ప్రామాణికంగా నిలుస్తాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లులో క్షత్రియ సంక్షేమ పరిషత్, శ్రీగౌరీశంకర్ సంగీత నృత్యకళా అకాడమీ సంయుక్తంగా కూచిపూడి, జానపద నృత్య పోటీలు స్థానిక క్షత్రియ కల్యాణ మండపంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది చిన్నారులు పాల్గొని జానపద, కూచిపూడి నృత్య రూపకాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటారు. క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు భూపతిరాజు విశ్వనాథరాజు అధ్యక్షతన జరిగిన సభలో గుడాల గోపి చిన్నారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం గుడాల గోపిని నిర్వాహకులు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అలాగే ఏఎంసీ వైస్ చైర్మన్ పెన్మెత్స వెంకట సత్య సూర్యనారాయణరాజును, సాహితీవేత్త కొత్తపల్లి బంగారాజు దంపతులను సత్కరించారు. డ్యాన్స్ మాస్టర్ అయినాల సూర్యనారాయణమూర్తి (అబ్బులు), పరిషత్ కార్యదర్శి డా. కేఎస్‌పీఎన్ వర్మ పోటీలను పర్యవేక్షించారు. ఆదివారం రాత్రి 11 గంటల వరకు పోటీలు కొనసాగుతున్నాయి.

జగన్ వల్లే గ్రామ స్వరాజ్యం సాకారం



సచివాలయ ప్రారంభోత్సవంలో మోషేన్‌రాజు, కోటగిరి, డీఎన్నార్, జయమంగళ

కైకలూరు: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నేడు కళ్ల ముందు కనిపిస్తోందంటే దానికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. వరహాపట్నంలో రూ.43.60 లక్షలతో సచివాలయం, రూ.20.80 లక్షలతో వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలను ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ఆదివారం ప్రారంభించారు. అధ్యక్షతన వహించిన డీఎన్నార్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో రూ.25 లక్షల వరకు వైద్యం చేయించుకునే అవకాశాన్ని సీఎం వైఎస్ జగన్ కల్పించారన్నారు. ఆరోగ్య కేంద్ర భవనానికి పల్లెవాడకు చెందిన జుంగా మోహన్ రూ.13,500 విలువ చేసే మూడు ర్యాక్‌లను బహూకరించారు. జెడ్పీటీసీ సభ్యులు కుర్రేళ్ల బేబీ, బొర్రా సత్యవతి, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ ఉప్పలపాటి నాగమణి, ఎంపీటీసీ పందు గాంధీ, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనకదుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, చొప్పర్ల సునీత, రాచూరి రాధ పాల్గొన్నారు.

ఎల్లలు దాటిన వలంటీర్ల సేవలు



విజయవాడలో బిక్షంకు పెన్షన్ సొమ్ము అందజేస్తున్న వలంటీర్ సింధూజ



గుంటూరులో మరియమ్మకు పెన్షన్ సొమ్ము అందజేస్తున్న వలంటీర్ వినోద్



కూనవరంలో సుశీలకు పింఛన్ సొమ్ము అందజేస్తున్న వలంటీర్ నరసింహారావు



చెరుకుమిల్లిలో లక్ష్మీ నరసమ్మకు పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ రామకృష్ణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సుదూర ప్రాంతాల్లో ఉన్నా లబ్ధిదారులకు పెన్షన్‌సొమ్ము అందించేందుకు వలంటీర్లు విశేషంగా కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అవ్వాతాతల కష్టాలను గుర్తించి వారి ఇంటి వద్దకే వెళ్లి నెలలో మొదటి రెండుమూడు రోజుల్లోనే పింఛను సొమ్ము అందించే సేవలను వలంటీర్ల ద్వారా చేపట్టారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో కొంత మంది వలంటీర్లు స్వచ్ఛందంగా వ్యయ ప్రయాసలకోర్చి లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేస్తున్నారు. నగరంలోని 20వ డివిజన్, రామకృష్ణాపురానికి చెందిన వేదాంతం లక్ష్మీ నరసమ్మ (80) వయోభారంతో కదలలేని పరిస్థితిలో ఆకివీడు సమీపంలోని చెరుకుమిల్లిలోని తన కుమార్తె వద్ద ఉంటోంది. రామకృష్ణాపురం వలంటీర్ కుప్పాల రామకృష్ణ ఆదివారం 45 కి.మీ. దూరంలో ఉన్న చెరుకుమిల్లికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. లక్ష్మీ నరసమ్మ కుటుంబ సభ్యులు వలంటీర్ రామకృష్ణకు, కార్పొరేటర్ జీహెచ్‌డీ ప్రసాద్‌కు, సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

గుంటూరు వెళ్లి..

చాట్రాయి: నరసింహారావుపాలెం గ్రామానికి చెందిన సింగపాం మరియమ్మ అనారోగ్యానికి గురై గుంటూరు ప్రైవేటు ఆస్పత్రిలో చేరి వారం రోజులుగా చికిత్స తీసుకుంటోంది. నరసింహారావుపాలెం వలంటీర్ పల్లె వినోద్ ఆదివారం గుంటూరు వెళ్లి మరియమ్మకు రూ.3 వేలు వృద్ధాప్య పెన్షన్ అందచేశాడు. అదేవిధంగా సూరంపాలెం గ్రామానికి చెందిన పరసా బిక్షం 10 రోజుల క్రితం అనారోగ్యానికి గురై విజయవాడ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ ఏరియా వలంటీర్ చీపు సింధూజ ఆదివారం విజయవాడ వెళ్లి బిక్షానికి పెన్షన్ అందజేసింది.

కూనవరం వెళ్లి..

కామవరపుకోట: వృద్ధురాలి ఆర్థిక అవసరాలు తీర్చాలనే ఉద్దేశంతో సొంత ఖర్చుతో సుమారు 180 కిలోమీటర్లు ప్రయాణించి పింఛన్ అందజేసి తన ఔదార్యాన్ని చాటాడు కామవరపుకోట సచివాలయ వలంటీర్ వేముల సాయి నరసింహారావు. కామవరపుకోటకు చెందిన దీకొండ సుశీల అనారోగ్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కూనవరం గ్రామంలో బంధువుల ఇంటి వద్ద ఉంటోంది. 1వ తేదీ నాటికి గ్రామంలో అందుబాటులో లేకపోవడంతో సుశీలకు మందులు, వైద్య ఖర్చుల నిమిత్తం సొమ్ము అత్యవసరమని భావించిన వలంటీర్ నరసింహారావు ఆదివారం కూనవరం వెళ్లి సుశీలకు పింఛను సొమ్ము అందజేశాడు. దీనితో సుశీల, ఆమె బంధువులు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఉప్పుటేరులో దూకి వ్యక్తి గల్లంతు

ఆకివీడు: దుంపగడపలో ఆర్అండ్‌బీ వంతెన పైనుంచి ఉప్పుటేరులోకి దూకి ఓ వ్యక్తి ఆదివారం సాయంత్రం గల్లంతయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. స్థానికంగా ఒక బేకరీలో పనిచేస్తున్న సోము అని స్థానికుల ద్వారా సమాచారం తెలిసిందని సిబ్బంది తెలిపారు. ఉప్పుటేరులో వంతెన వద్ద పడవలపై గాలింపు చర్యలను అగ్నిమాపక సిబ్బంది చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి ఎస్సై నాగబాబు చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

కొవ్వాడ పరిసర గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి

డీఎఫ్ఓ రవీంద్ర ధామ

బుట్టాయగూడెం: కొవ్వాడ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ఓ రవీంద్ర ధామ అన్నారు. కొవ్వాడ సమీపంలో పులి ఆవుపై దాడి చేసి చంపిన సంఘటనా స్థలాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొవ్వాడ పరిసర ప్రాంతాలో పులి పాదముద్రలను గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో కొవ్వాడ సమీప గ్రామాలైన రాజవరం, ఎర్రాయిగూడెం, కామయ్యకుంట, లంకాలపల్లి, నాగన్నగూడెం, బండార్లగూడెం, పండుగూడెం, కోపల్లి, వీరన్నపాలెం, దిప్పకాయలపాడు, కన్నాపురం తదితర గ్రామాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. పులి సంచరించే ప్రాంతాల చుట్టూ 10 కిలోమీటర్ల దూరంలో 10 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. నిరంతరం పులి కదలికలను తెలుసుకుంటున్నామని, ప్రత్యేక టీమ్‌లతో పెట్రోలింగ్ చేస్తున్నామని వివరించారు.

క్లుప్తంగా

విద్యార్థినికి మానవత ఆర్థిక సాయం



చెక్కును అందజేస్తున్న సంస్థ సభ్యులు

తణుకు టౌన్: విశాఖపట్టణంలో న్యాయ విద్య నభ్యసిస్తున్న విద్యార్థినికి కళాశాల ఫీజుల నిమిత్తం తణుకు మానవత సంస్థ, సభ్యులు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేసినట్లు సంస్థ అధ్యక్షుడు అక్కాపంతుల బాలాజీ తెలిపారు. ఆదివారం తణుకు రోటరీ క్లబ్‌లో జరిగిన మానవత సంస్థ సమావేశంలో విశాఖలో బీఎఎల్‌ఎల్‌బీ చదువుతున్న విద్యార్థిని ఎస్.హర్షిత తన కళాశాల ఫీజుల నిమిత్తం మానవత సంస్థ రూ.10 వేలు, తణుకు మానవత సభ్యుడు, దాత ప్రొఫెసర్ డాక్టర్ అత్యం వెంకటేశ్వరరావు రూ.10 వేలు మొత్తం రూ.20 వేల చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మానవత జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, కార్యదర్శి ఆలపాటి సోమేశ్వరరావు, కోశాధికారి అక్కిన కాశీ, వంగూరి హనుమంతరావు, ఆలపాటి సుబ్బారావు, పి.శివన్నారాయణ, కె.రామప్రభాకర్, పి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలను తీర్చాలి



జిల్లా స్థాయి సమావేశంలో దివ్యాంగులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ సత్రంలో ఆదివారం సక్షమ్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణమూర్తి, జిల్లా అధ్యక్షులు కె.ఎస్.కె.ఎస్ అప్పారావు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని, పోటీ పరీక్షలకు హాజరైౖ దివ్యాంగులకు స్టడీ మెటీరియల్ అందించాలని, శిక్షణ ఇప్పించాలని, ఎంబ్రాయిడరింగ్, శ్యారీ పెయింటింగ్‌లో శిక్షణ అందించాలని కోరారు. సభ్యులు హాజరయ్యారు.

11న ఘంటసాల గానసభ

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఘంటసాల వర్ధంతి సందర్భంగా ఘంటసాల గాన సభ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఆదివారం వీకర్స్‌కాలనీలో ఉదయం ఘంటశాల విగ్రహం వద్ద పూజ కార్యక్రమాలు, అదే విధంగా సాయంత్రం బీవీఆర్‌లో ఘంటసాల సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్.ఖాసిం సాహెబ్, శంకరరావు తదితరులు ఆదివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రఖ్యాత గాయకులు, ప్రముఖ సినీనటులు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర (రాజమండ్రి)కి ఘంటసాల అవార్డు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఘంటశాల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

18న వృద్ధాశ్రమం పునఃప్రారంభం

పాలకోడేరు: ఈనెల 18వ తేదీన గరగపర్రులోని వృద్ధాశ్రమం పునఃప్రారంభమవుతుందని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. ఆశ్రయం కోరేవారు ఈనెల 15 లోగా భీమవరంలోని శ్రీరాంపురంలో గల వసు.ద ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్: 99490 93115లో సంప్రదించాలన్నారు.

నేడు ఆసరా లబ్ధిదారులతో ఆత్మీయ సమ్మేళనం

పాలకోడేరు: వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులతో సోమవారం పాలకోడేరులో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు తెలిపారు. సమ్మేళనానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల హాజరుకానున్నారన్నారు. సమ్మేళనానికి మండలం నుంచి నాలుగో విడత డ్వాక్రా రుణమాఫీ లబ్ధి పొందిన 5 వేల మంది లబ్ధిదారులు హాజరుకానున్నారు.

ఈ-కేవైసీ నమోదు పరిశీలన

పాలకొల్లు అర్బన్: దాళ్వా వరి నాట్లు పూర్తి చేసుకున్న రైతులు ఫిబ్రవరి 10 నాటికి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని శివదేవునిచిక్కాల, తిల్లపూడి, బల్లిపాడు, దగ్గులూరు, లంకలకోడేరు, వెలివెల తదితర గ్రామాల్లో ఆదివారం ఈ-కేవైసీ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. పంట నమోదు పూర్తి చేసుకోని రైతులకు ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, ఇతర రాయితీలు వర్తించవన్నారు. దాళ్వా నాట్లు 99శాతం పూర్తికాగా మండలంలోని 10 ఎకరాల్లో వరినాట్లు వేసినట్లు వేసినట్లు వ్యవసాయాధికారి ఎం.శ్యామ్యూల్ జాన్సన్ చెప్పారు. వీరిలో 5 వేల మందికి పంట నమోదు పూర్తి చేశామని వివరించారు. మిగిలిన 5 వేల మందికి పంట నమోదును ప్రక్రియ నిర్ణీత గడువులోగానే పూర్తి చేస్తామన్నారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది జి.సుబ్రహ్మణ్యం, జి.నరేష్, జి.విజయ ఆగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే పథకాల అమలు సాధ్యం



కొండ్రుప్రోలు గ్రామంలో సకల జన సమ్మేళన పాదయాత్రలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని కొండ్రుప్రోలు గ్రామంలో సకల జనుల సమ్మేళన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీనూ అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పాదయాత్ర సమయంలో జగన్ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారు? అని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేశారన్నారు. అయితే అధికారంలోకి రాగానే నవరత్నాలు సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించాదన్నారు. దమ్మున్న నాయకుడిగా జగన్ నిరూపించుకున్నారన్నారు. తాజాగా ఆరోగ్యశ్రీ ద్వారా రూ.20 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వైద్యం చేయించుకోవాలంటే ఆరోగ్యశ్రీ ఉన్న ఆసుపత్రులనే ఆశ్రయించాలన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతీ ఒక్కరి



ఆర్బీకేను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

చేతుల్లోనే సెల్‌ఫోన్లు ఉన్నాయని, వాటిల్లో ఆరోగ్యశ్రీ యాప్‌ను నిక్షిప్తం చేసుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో వైద్యం పొందడానికి వీలుంటుందన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏదోరకంగా అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. దీనికి పచ్చమీడియా ప్రచారం చెప్పుకోనక్కర్లేదన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ తూరలు మాత్రమే కనిపిస్తున్నాయని, డ్రెయినేజీ వ్యవస్థ పనిచేసిన పాపాన పోలేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ పేరు చెప్పి లక్షల కోట్లు దోచేయాలన్న ఆలోచన తప్ప పేదలను ఆదుకోవాలన్న ఆలోచన వారికి లేదన్నారు.

నియోజకవర్గంలో టీడీపీ, జనసేల కీచులాట

తాడేపల్లిగూడెం నియోజకవర్గం విషయానికొస్తే జనసేన, టీడీపీ జనసేనలు కీచులాడుకుంటున్నాయని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలకు చెందిన నాయకులు సీటు తమకంటే తమకేనంటూ కొట్టుకునే పరిస్థితి నెలకొందన్నారు. అధికారంలోకి వస్తే సెటిల్మెంట్‌లు, కబ్జాలు చేయవచ్చన్న ఆలోచనలో ఉన్నారన్నారు. ప్రశాంతమైన వాతావరణం తీసుకురావాలన్న ఆలోచన వారిలో లేదన్నారు. 124 సార్లు బటన్ నొక్కాను... రెండుసార్లు బటన్ నొక్కి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని సీఎం జగన్ కోరుతున్నారన్నారు. తిరిగి మరో ఐదేళ్ల పాటు సమర్థవంతమైన పాలన అందిస్తానని భరోసానిస్తున్నారన్నారు. ఇప్పటికైౖ నా ప్రజలు మంచి ఆలోచన చేయాలన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణను, రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కాగా, ఎన్ఐటీ నుంచి కొండ్రుప్రోలు గ్రామానికి రోడ్డు, గ్రామంలో సీసీ డ్రెయిన్లు, గోదావరి నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొలుత శివాలయం నుంచి పాదయాత్రగా ప్రతీ ఇంటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అలాగే, సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, ఎంపీపీ పానుకుమాటి శేషులత, సర్పంచ్‌లు రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, దండే కనకబాబు, ఉప సర్పంచ్ చిట్టూరి కాశీవిశ్వనాథం, ఎమ్పీటీసీ మార్లపూడి సుబ్బారావు, సొసైటీ చైర్మన్లు గుమ్మళ్ల తాతారావు, వెలిశెట్టి నరేంద్రకుమార్, డైరెక్టర్ నీలపాల రామన్న, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు మెంబర్, గంటి చిన సర్వేశ్వరరావు, దృశ్య, శ్రవణ కార్పొరేషన్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, తోట రామకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు నూనె రాధాకృష్ణకుమారి, నాయకులు హరిదాసుల రవీంద్రకుమార్, కంకట రాజారత్నం, పులమోలు వెంకటేశ్వరరావు, బొట్టా గంగారావు, బండి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎండీ దూద్ బాషాకు అభినందనలు



దూద్ భాషాకు అభినందలు చెబుతున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): వైఎస్సార్ సీపీ నాయకుడు ఎండీ దూద్ భాషాకు ఆల్ ఇండియా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆయనకు అభినందనలు తెలిపాయి. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు గుండుబోగుల బలుసులరావు, అడ్డాల నరసింహారావు, చింతకాయల సత్యనారాయణ, సుచిత్రరెడ్డి, దస్తగిరి, అభినందనలు తెలిపారు.

పేకాట స్థావరాలపై దాడి.. 18 మంది అరెస్టు

పాలకోడేరు: వేర్వేరు చోట్ల పేకాటాడుతున్న స్థావరాలపై పోలీసులు దాడిచేసి 18 మంది జూదరులను అరెస్ట్ చేశారు. పాలకోడేరు మండలంలోని పెన్నాడ, కుముదవల్లి, కోరుకొల్లు గ్రామాల్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై నాళం శ్రీనివాసరావు తన సిబ్బందితో ఆదివారం దాడి చేశారు. మూడు గ్రామాల్లో 18 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.4 వేల 224 నగదును స్వాధీన పర్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిని సోమవారం భీమవరం కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

కాళ్ల: మండలంలోని కాళ్లకూరు గ్రామంలో వేంచేసి యున్న స్వయం భూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు అన్నదాన భవన నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆకివీడు వాస్తవ్యులు గుర్రం రాములు, భార్య లక్ష్మీకాంతం, కోడలు లక్ష్మీకుమారి జ్ఞాపకార్థం గుర్రం లక్ష్మణరావు రూ:1,11,116లు అన్నదాన భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దాతను ఈవో అభినందించారు.

చర్చి కన్వెన్షన్ హాల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే గ్రంధి

భీమవరం (ప్రకాశం చౌక్): స్థానిక బేతని పేటలో కొత్తగా నిర్మించిన బేతని క్రిస్టియన్ కన్వెన్షన్ హాలును రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. ముందుగా చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయనను క్రైస్తవులు ఘనంగా సత్కరించారు. తర్వాత మిషన్ ఆస్పత్రి ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తోట భోగయ్య, గంటా సుందర్‌కుమార్, మద్దుల కరుణకుమార్, ఎస్.పుష్పరాజ్, పట్టా దేవరాజ్, పీడీ వెల్సన్, బందెల సునీల్, పాకా రతన్, పీజే కెనడీ, పట్టా ఇందిర, ఎస్.సుగుణలీల, జీపీపీ కుమార్, కె.చోటా ప్రకాష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య సేవలు

తణుకు టౌన్: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిషా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యాన సంచార వైద్యశాల ద్వారా ప్రతి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 10 మంది వృద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలందించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.కరుణాకర్ చౌదరి తెలిపారు. కంటి డాక్టర్ హుస్సేన్ అహ్మద్, జనరల్ డాక్టర్ సుంకవల్లి నీలు మహేంద్ర తణుకు మండలం వేల్పూరు గ్రామం తదితర ప్రాంతాల్లో పర్యటించి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యుడు వీవీ కామేశ్వరరావు ఆర్థిక సాయంతో ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో అసోయేషన్ కార్యదర్శి కేవీ సత్యనారాయణ, కోశాధికారి ఆర్జి భాస్కరరావు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కొండలరాయుడు ఆలయంలో విశేష పూజలు

అత్తిలి: స్థానిక గంటావారి పుంతలో కొలువై ఉన్న శ్రీ కొండలరాయుడు ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా పంచామృతాలతో అభిషేకం చేసి, ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ చైర్మన్ గొట్టుముక్కల సత్యనారాయణరాజు ఆధ్వర్యాన అర్చకుడు చల్లపల్లి సుబ్బయ్య శాస్త్రి పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భజన సంకీర్తన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకోగా, అన్నదానం చేశారు.

6 వేల ఎకరాల్లో 'ఈ క్రాప్' నమోదు

భీమవరం అర్బన్: భీమవరం మండలంలో దాళ్వా సాగులో సుమారు 6 వేల ఎకరాల్లో 'ఈ క్రాప్' నమోదు చేసినట్లు వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. యనమదుర్రు, దిరుసుమర్రు, అనాకోడేరు, కొమరాడ, చిన అమిరం, రాయలం, నరసింహపురం, కొవ్వాడ అన్నవరం, తాడేరు, బేతపూడి, తుందుర్రు తదితర గ్రామాల్లో సుమారు 8 వేల 300 ఎకరాల్లో దాళ్వా సాగుకు శ్రీకారం చుట్టగా, 6 వేల ఎకరాల్లో 'ఈ క్రాప్' నమోదు చేసినట్లు చెప్పారు. సాగుకు సంబంధించి ఎరువులు డీసీఎంఎస్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

జువ్వలపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరం

కాళ్ల: జువ్వలపాలెంలో గోకరాజు వినోద రంగరాజు ఆధ్వర్యాన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. జేపీ క్లినికల్ ల్యాబొరేటరీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులతో ఎముకల పటుత్వ పరీక్ష, బీపీ, షుగర్, కిడ్నీ, ఈసీజీ వంటి పరీక్షలు చేశారు. వైద్యులు రవీంద్ర, డాక్టర్ హరీష్, జి.వంశీకృష్ణ,తో పాటు కైకలూరు వంశీ ఫిజియోథెరపీ హాస్పిటల్, కలిదిండి కిరణ్ కంటి ఆసుపత్రి, విష్ణు డెంటల్ హాస్పిటల్ సిబ్బంది సేవలందించారు. బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యాన మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని 450 మంది సద్వినియోగం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

క్యాన్సర్‌పై అపోహ వద్దు

భీమవరం: క్యాన్సర్‌పై అపోహ వద్దని, చికిత్స ఉందని భీమవరం ఒమేగా హాస్పిటల్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ రేవంత్ రెడ్డి గంగసాని, మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కంతేటి ఆదిత్య పవన్ కుమార్, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ నల్లం శ్రీకాంత్ తెలిపారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా హాస్పిటల్ అధ్వర్యాన పట్టణంలో 3కే వాక్ నిర్వహించారు. డీఎన్నార్ కళాశాల పాలకవర్గ సభ్యుడు కొత్తపల్లి శివరామరాజు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే క్యాన్సర్ దరి చేరదన్నారు. కార్యక్రమంలో బోండా శ్రీరామ్, పల్లారావు, మనోజ్, భీమాల శ్రీరామ్మూర్తి, ఎస్ఆర్‌కేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, భీమవరం లయన్స్ క్లబ్ సభ్యులు, ఎస్ఆర్‌కేఆర్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, భీమవరం ఆల్ వాకర్స్ అసోసియేషన్, విష్ణు డెంటల్ కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

లోక కల్యాణం కోసం అతిరుద్ర మహాయాగం

పోడూరు: మండలంలోని కవిటంలో ఈ నెల 11 నుంచి 24 వరకు లోక కల్యాణార్థం నిర్వహించనున్న అతిరుద్ర మహాయాగ మహోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సేవ్ టెంపుల్స్ భారత్ చైర్మన్ గజల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కవిటం సెంటర్ సమీపంలో పాలకొల్లు-మార్టేరు రహదారి పక్కన చేపడుతున్న ఏర్పాట్లను ఆయన ఆదివారం పరిశీలించారు. లోక కల్యాణంకోసం ఈ మహా యాగం చేయడం ఎంతో శుభపరిణామమన్నారు. యాగ మహోత్సవాల సందర్భంగా ఇక్కడ ప్రతిరోజూ కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

వైఎస్సార్ ఆసరాతో.. ఆర్థిక భరోసా



అత్తిలిలో వైఎస్సార్ ఆసరా చెక్కు నమూనాను ఆవిష్కరించిన మంత్రి కారుమూరి, చిత్రంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు (ఫైల్)



తణుకులో సంతోషం వ్యక్తం చేస్తున్న డ్వాక్రా మహిళలు

- వైఎస్సార్ ఆసరాపై హర్షాతిరేకాలు
- తణుకు నియోజకవర్గంలో రూ.189.12 కోట్ల లబ్ధి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

తణుకు అర్బన్: మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేసిన విధానాన్ని పొదుపు సంఘాల మహిళలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలకు ముందుగా పొదుపు సంఘాల మహిళలు తమ బ్యాంకులకు చెల్లించాల్సిన రుణం మొత్తాన్ని నాలుగు విడతల్లో పూర్తిగా చెల్లించడంతో వారి సంతోషానికి హద్దేలేకుండా పోయింది. ఎన్నికల స్టంట్‌లో భాగంగా 2014లో చంద్రబాబు పొదుపు సంఘాల రుణాలను తామే చెల్లిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రుణమాఫీ ఎగ్గొట్టిన విషయం తెలిసిందే. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాలుగు విడతల్లో రుణమాఫీ సొమ్ము పొదుపు సంఘాలకు అందజేయడంతో సంక్షేమప్రదాతగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలుస్తారంటూ మహిళామణులు వేనోళ్ల పొగుడుతున్నారు. గతనెల 23వ తేదీన నాలుగో విడతలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా నిధులు విడుదల చేశారు.

తణుకు నియోజకవర్గంలో...

తణుకు నియోజకవర్గంలోని తణుకు మున్సిపాల్టీ, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలకు సంబంధించి 4,977 సంఘాలు ఉండగా వైఎస్సార్ ఆసరాలో భాగంగా ఇప్పటివరకు నాలుగు విడతల్లో 189.12 కోట్లు డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. దీంతో తమ రుణ మాఫీ సొమ్ము పూర్తిగా తమకందినట్లుగా డ్వాక్రా మహిళలు చెబుతున్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పొదుపు సంఘాలకు బ్యాంకుల్లో ఉన్న రుణాలను మాఫీ చేసేలా నాలుగు విడతల్లో మాకు అందజేశారు. డ్వాక్రా మహిళలకు అండగా నిలిచినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది.

– సీహెచ్ వరలక్ష్మి, తణుకు

గతంలో మాఫీ చేయలేదు



గత ప్రభుత్వ హయాంలో పొదుపు సంఘాల రుణాలకు సంబంధించి రుణ మాఫీ చేస్తామని అన్నారు. కానీ ఎటువంటి మాఫీ చేయలేదు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పిన ప్రకారం నాలుగు విడతల్లో డ్వాక్రా రుణాల మొత్తాన్ని నాలుగు విడతల్లో మా బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.

– వి.పద్మావతి, తణుకు

రూ. 65,600 రుణమాఫీ సొమ్ము వచ్చింది



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళలకు అండగా నిలిచారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతల్లో రుణ మాఫీ సొమ్ము మాకు అందింది. నాలుగు విడతల్లో రూ. 65.600లు నాకు లబ్ధి చేకూరింది.

– ఎం.రత్నకుమారి, తణుకు

మా గ్రూపునకు రూ. 4.44 లక్షలు లబ్ధి చేకూరింది



మా శ్రీలలిత సిరి పొదుపు సంఘానికి నాలుగు విడతల్లో రూ. 4.44 లక్షలు గ్రూపు సభ్యులందరికీ రుణ మాఫీ సొమ్ము అందింది. ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాకు రుణ మాఫీ సొమ్ము నాలుగు విడతల్లో అందజేశారు.

– ఆర్ కనకదుర్గ, తణుకు

మావుళ్లమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు



గజమాల అలంకరణలో మావుళ్లమ్మ

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్లమ్మ ఆలయ 60వ వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం అమ్మవారి దర్శనం, ఉత్సవాలను తిలకించడానికి భక్తులు పోటెత్తారు. భీమవరంతో పాటు జిల్లా నలమూల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ప్రత్యేక క్యూలైన్ల ద్వారా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. దాతలు సమర్పించిన గజమాలను అమ్మవారికి అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం వద్ద ఏర్పాటు చేసి లైటింగ్, సెట్టింలను భక్తులు తిలకించారు.

ఆకట్టుకుంటున్న సత్యహరిశ్చంద్ర నాటకం

ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రాజమండ్రికి చెందిన ఉమాశ్రీ వాణీ కళానికేతన్ బృందం ప్రదర్శించిన సత్యహరిశ్చంద్ర నాటకం ఆకట్టుకుంది. అలాగే కూచిపూడి నృత్యాలు, భగవద్గీత ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు నీరూల్లి కూరగాయలు పండ్ల వర్తక సంఘం, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.